
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 03 బుధవారం సంపుటి : 28 సంచిక : 02


2లో

# సబ్ కలెక్టర్ ను కలిసిన టిడిపి నాయకులు

# చెరకు తోట దగ్ధం

- 2.5 లక్షల మేర నష్టం


2లో

## యర్రగొండపాలెం వైకాపా ఇన్చార్జి చంద్రశేఖర్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గా తాడిపత్రి చంద్రశేఖర్ ను నియమించారు.మంగళవారం రాత్రి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. మొత్తం 27 మందితో రెండవ జాబితా ను పార్టీ విడుదల చేసింది. ఈ జాబితా లో యర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్చార్జి గా తాడిపత్రి చంద్రశేఖర్ పేరు వచ్చింది. గత కొన్ని రోజులుగా ఇన్చార్జి వ్యవహారం నానుతున్న తరుణం లో మంగళ వారం సస్పెన్స్ కు తెరపడినట్లయింది.

## కనిగిరి బహిరంగ సభను

# విజయవంతం చేయండి

- వినుకొండ మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు పిలుపు




2లో

## జాతీయ రహదారిపై

# రోడ్డు ప్రమాదం

- సైకిల్ షాప్ ఓనర్ అన్వర్ మృతి



అగ్ని న్యూస్,బేస్తవారిపేట: మోక్షగుండం గ్రామం వద్ద బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల ను వేగంగా వచ్చిన కారుఢీకొనడంతో బేస్త వారిపేటకు చెందిన సైకిల్ షాప్ అన్వర్ కు, అతనితోపాటు ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్వర్ కు రెండు కాళ్లు దెబ్బ తినగా ఆయనను నరసరావుపేట తరలిస్తుం డగా మార్గ మధ్యలో మృతి చెందాడు.పోలీ సులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా షేక్. అన్వర్ సైకిల్ షాప్ ఓనర్ గా, మీ సేవ కేంద్రం నిర్వాహకుల్లో ఒకరిగా, సీనియర్ సిటిజన్ గా, కంభం అర్ధవీడు బేస్తవారపేట మండలాల్లో అందరికీ సుపరి చితులుగా,రాజకీయాలకతీతమైన స్నేహితుడు గా గుర్తింపు పొందారు. ఆయన మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# సబ్ కలెక్టర్ ను కలిసిన టిడిపి నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం:నూతన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను మంగళవారం సాయంత్రం ఆయన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, టిడిపిమున్సిపల్ కౌన్సిలర్ పి మల్లికార్జునరావు లు మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. ఈ సందర్భంగా వక్కలగడ్డ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం ఏరియాలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని నూతన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను కోరారు.

# చెరకు తోట దగ్ధం

అగ్ని న్యూస్,మార్కాపురం:మండలం లోని వేములకోటలో చెరకు తోట దగ్ధమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. జనుమాల ప్రసాద్ అనే కౌలు రైతుకు చెందిన 1.5 ఎకరాలలో కోత కొచ్చిన చెరకు తోట దగ్ధమైంది. సుమారు 2.5 లక్షల మేర నష్టం వాటిల్లిందని సమాచారం. రియల్ ఎస్టేట్ వ్యాపారి కంప కాలుస్తుండగా చెరకు తోటకు మంటలు వ్యాపించడంతో పూర్తిగా చెరకు దగ్ధమైనట్లు రైతు వాపోయారు.

# కనిగిరి బహిరంగ సభను విజయవంతం చేయండి

అగ్ని న్యూస్,మార్కాపురం: కనిగిరిలో ఈ నెల 5 తేది న జరగబోయే చంద్రబాబునాయుడు బహిరంగసభ ను జయప్రదం చేయాలని వినుకొండమాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. జనవరి 5న కనిగిరిలో జరగబోయే చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు సన్నాహక సమావేశాన్ని మంగళ వారం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీ లో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి స్వగృహం వద్ద మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల, తర్లుపాడు మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జి వి ఆంజనేయులు మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గం నుండి 25 వేల మందికి పైగా సభకు రావాలని,2 లక్షల మందితో కనిగిరి బహిరంగ సభ కు హాజరయ్యేలా కృషి చేస్తున్నామని ప్రతీ నాయకుడు శ్రద్ధ తీసుకుని నాయకులు, కార్యకర్తలు అభిమానులను హాజరయ్యేలా చూసి సభను విజయవంతం చేయాలని కోరారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ జనవరి 5న కనిగిరి లో జరగబోయే నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకి మార్కాపురం నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి 5 వేలకు పైగా మార్కాపురం నియోజకవర్గం మొత్తంగా 25 వేల మంది పైగా హాజరు అవ్వాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, మాజీ ఎయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మార్కాపురం మండల కమిటీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, ఖాన్, మస్తాన్,వివిధ మండలాల పరిశీలకులు రామలింగారెడ్డి , నాగేశ్వరావు యాదవ్,వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### గాంధీ బజార్ మహిళా సేవాసంఘం ఆధ్వర్యంలో

# అయోధ్య అక్షతలు పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: గాంధీ బజార్ రామాలయం నుంచి రామభక్తులు అయోధ్యలోని బాలరాముని వద్ద పూజించిన అక్షింతలు ఈనెల 22న స్వామి వారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిలో స్వామి వారి అక్షింతలు చేరే విధంగా రామజన్మ ట్రస్ట్ వారు ప్రతి ఊరికి స్వామివారి అక్షింతలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా జనవరి 2 నుంచి ప్రతి ఇంటికి అక్షింతలు చేరే కార్యక్రమాన్ని మార్కాపురం పట్టణంలోని గాంధీ బజార్ రామభక్తులు, గాంధీ బజార్ రామాలయ మహిళా సేవా సంఘం వారు భక్తి పూర్వకంగా ఇంటింటికి వితరణ చేశారు. అక్షతలు ఊరేగింపు గా తీసుకెళ్ళారు. కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### పేదలందరికీ ఉచితంగా వైద్యం..

# జగనన్న సంకల్పం




అగ్ని న్యూస్, గిద్దలూరు: పేదలందరికీ ఉచితంగా వైద్యం జగనన్న సంకల్ప మని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 కార్యక్రమాన్ని మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా డా సుమయ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఉచితంగా వైద్యం అందించాలని సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 కార్యక్రమం లో భాగంగా బేస్తవారిపేట గ్రామంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపును సమీక్షించి డాక్టర్లకు,వైద్య సిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి తగిన సూచనలు,సలహాలు అందించారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు

- రెడ్ క్రాస్ మార్కాపురం సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ




అగ్ని న్యూస్,మార్కాపురం: రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు సంస్థ భవిష్యత్ కార్యాచరణ లో ప్రజలకు ఉపయోగపడే విధంగా మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రెడ్ క్రాస్ మార్కాపురం సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ అన్నారు.పట్టణంలోని స్థానిక శ్రావణి హాస్పిటల్ నందు రెడ్ క్రాస్ మార్కాపురం సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ అధ్యక్షతన పట్టణంలోనీ సచివాలయాలలోని ఏఎన్ఎం లకు ఫస్ట్ ఎయిడ్ ఇతర అంశాల పై అవగాహన కల్పించి, ఆక్సీజన్ పల్స్ మీటర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ముందుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ డైనిట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పల్లి కనకదుర్గ మాట్లాడుతు ఆక్సిజన్, పల్స్ మీటర్లు ఎమర్జెన్సీ సమయంలో ఉపయోగపడుతుందని, ఎప్పటికప్పుడు ప్రజలకు వెను వెంటనే చికిత్స అందించేందుకు తోడ్పాటుగా ఉంటుందని, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం లందరికీ పల్స్ మీటర్స్ ను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యువకులకు, మహిళలకు, వాలంటరీగా సిపిఆర్, రక్తదానం పలు ఫస్ట్ ఎయిడ్ వైద్యానికి సంబంధించిన నైపుణ్యాలను అవగాహన కల్పించి నేర్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యురాలు కొల్లి విజయ,మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511



## అయోధ్య అక్షతల పంపిణీ కార్యక్రమం

అగ్ని న్యూస్, గిద్దలూరు:శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం లో ఈ నెల 2 నుంచి 7 వరకు అయోధ్య రామ మందిర అక్షతల పంపిణీ చేయబడునని ఆలయ అధ్యక్షులు ఓ.వెంకటయ్య తెలిపారు.ఈ అక్షతలు అయోధ్య రామ మందిరం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి మన దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ప్యాకింగ్ చేయబడినవని తెలిపారు.ఈఅక్షతలు మన ఇళ్లల్లో పెట్టుకుంటే చాలా శుభం కలుగుతుందని, ఈ అక్షతలను శుభ కార్యాల్లో, పుట్టిన రోజులల్లో, నూతన పంట వేసే పొలాల్లో,పెళ్లి రోజులల్లో నూతన వ్యాపారం ప్రారంభించే షాపులలో పెట్టుకుంటే మనకు శుభం కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని యావత్ మంది భక్తులు సద్వినియోగపర్చుకోవాలని,దేవాలయానికి వచ్చి తీసుకోగలరని ఆలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ. వెంకటయ్య యాదవ్ , చల్లా రమేష్ యాదవ్ తెలియజేశారు.

## ఒంటి కాలిపై వినూత్నంగా నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు



అగ్ని న్యూస్,మార్కాపురం:గత వారం రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నిర్వహిస్తున్న ఆందోళన మంగళవారానికి ఏడవ రోజుకు చేరుకున్న సందర్భంగా మున్సిపల్ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు డి.సోమయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన హామీ నెరవేర్చక పోగా కనీస వేతనం ఇవ్వకుండా సమాన పనికి సమాన వేతనం అడిగిన మున్సిపల్ కార్మికులపై కక్ష సాధింపు చర్యలుచేపడుతున్నారని, మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తుంటే పోటీ కార్మికులను రంగంలోకి దించి కార్మికులపై పోలీస్ జులుం ప్రదర్శిస్తూ ప్రభుత్వమే దౌర్జన్యానికి పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేసినారు. వెంటనే మున్సిపల్ కార్మికుల డిమాండ్లు పరిష్కారం చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్సులు ఇవ్వాలని ఈ సందర్భంగావారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండబోయిన సుబ్బరాయుడు, గొట్టం హరికృష్ణ, ఎస్కే సలాం ఖాన్, ఎస్కే ఇమాంసాహెబ్ యూసుఫ్, ,రమణ, మొలక చెన్నకేశవులు,గురునాథం నక్క శ్రీనివాసులు,జార్జి, కోటేష్, మహేష్ ,జూకుంట్ల విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయండి

### - పండిత పరిషత్ పిలుపు



అగ్ని న్యూస్,మార్కాపురం:అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని పండిత పరిషత్ పిలుపునిచ్చింది.స్థానిక మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డికి, సాహితీ ప్రియులు అన్నపురెడ్డి వీరారెడ్డికి ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఆంధ్ర మేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయాలనే సంకల్పంతో చైతన్య విద్యాసంస్థల అధినేత, పండిత పరిషత్ గౌరవాధ్యక్షులు కె వి వి సత్యనారాయణ రాజు, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, ముమ్మారు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రాజ రాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా జనవరి 5, 6, 7 తేదీలలో రాజమహేంద్రవరంలోని గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న 2 వ అంతర్జాతీయ తెలుగు మహా సభలకు తెలుగు భాషాభిమానులు, పండిత పరిషత్ నాయకులు, కార్యకర్తలు, పండిత మిత్రులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పండిత పరిషత్ పిలుపునిచ్చింది. ఈ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి ఐటీఐ వ్యవస్థాపకురాలు

# మద్దికట్ల సరస్వతమ్మ జయంతి వేడుకలు





అగ్ని న్యూస్, గిద్దలూరు: శ్రీ వెంకటేశ్వర ఐటీఐ వ్యవస్థాపకులు కీర్తిశేషులు మద్దికట్ల రంగన్న సతీమణి కీర్తిశేషురాలు మద్దికట్ల సరస్వతమ్మ జయంతి సందర్భంగా వారి కుమారుడు శ్రీ వెంకటేశ్వర ఐటీఐ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మద్దికట్ల దివాకర్ తమ కాలేజీనందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ ఈ గిద్దలూరు పట్టణంలో 1982 వ సంవత్సరంలో ఈ ఐటీఐ కాలేజీ స్థాపించుటకు తమ తండ్రితో కలిసి తమ తల్లి కూడా సహకరించి, శ్రమించి, అనేకమంది విద్యార్థులు ఐటీఐ చదువుకొని వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందుకొనుటకు దోహదపడ్డారని వారి సేవలను కొనియాడారు. అనంతరం పాసైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఐటీఐ డైరెక్టర్ మద్దికట్ల మాధవి, ప్రిన్సిపల్ మద్దికట్ల దివాకర్, కాలేజీ సిబ్బంది రామకృష్ణారెడ్డి, మున్నా, రాజేష్ బాబు, శేఖర్ బాబు విద్యార్థులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)